అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
ఆదివారం 02 ఏప్రిల్ 2023

వేర్వేరు చోట్ల ఇద్దరు ఆత్మహత్య

భీమిని : మండలంలోని కర్జి భీంపూర్, చిన్నగుడిపేట గ్రామాల్లో ఇద్దరు వ్యక్తుల ఆత్మహత్య చేసుకున్నారు. కర్జి భీంపూర్‌కు చెందిన సిడాం శ్రావణ్(28) మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై వెంకటేష్ తెలిపారు. చిన్న గుడిపేట గ్రామానికి చెందిన కాళీ కళావతి(19) భర్తను విడిచి తల్లి గారింట్లో ఉంటోంది. తల్లిదండ్రులు భర్త దగ్గరికి వెళ్లాలని చెప్పడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.



బూరుగూడ ఆలయానికి ఫ్యాన్ల వితరణ

ఆసిఫాబాద్ : మండలంలోని బూరుగూడ గ్రామ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయానికి బీసీ సంక్షేమ సంఘం నాయకుడు ఆవిడపు ప్రణయ్ రెండు సీలింగ్ ఫ్యాన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఆలయాభివృద్ధికి సహకరించాలన్నారు. ఆలయ ఆవరణలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గాజుల రంగయ్య స్వామి, యువ నాయకులు గడ్డల ప్రణయ్, సైదం నాగరాజు, హనుమాన్ స్వాములు గురు, సాగర్, ప్రశాంత్, పోశెట్టి పాల్గొన్నారు.



ఆర్ఎస్-9 సెక్యూరిటీ ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్‌కుమార్



నవతెలంగాణ-నస్పూర్

ఆర్ఎస్-9 సెక్యూరిటీ ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. ఆర్టీసీ కార్గో, బుకింగ్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్గో బుకింగ్ సెంటర్లో 2022 జూన్ నెలలో ఆర్ఎస్ 9 ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు పెట్టిస్తానని రూ.15వేల నుండి 40వేల వరకు తీసుకొని ఉద్యోగాలు పెట్టించారన్నారు. 7నెలలు గడిచినా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పీఫ్, ఈఎస్ఐ కట్ చేయడం లేదని, పెండింగ్ వేతనాలు అడిగితే సదరు ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికులను తొలగిస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. పెండింగ్ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న సదరు ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని, సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలను ఇప్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ కటింగ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పున్నం, సాయి, రేవంత్, వేణు, రవీందర్, సాయికిరణ్ పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-భీమిని

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు భీమిని గ్రామానికి చెందిన సంగర్స్ ప్రమీలాబాయి, భాస్కర్‌రావు జ్ఞాపకార్థం పరీక్ష సామాగ్రి శనివారం కుమారులు సంగర్స్ బాలసురేందర్‌రావు, సంతోష్ కుమారు అందించారు. ఆర్ఐ వంశీకృష్ణ హాజరై పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రులైన ప్రమీలాబాయి, భాస్కర్‌రావు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు ఉడతా భక్తిగా సహకారం అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది పరీక్ష సామాగ్రి అందించి ప్రోత్సహించాలని అనుకున్నామని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నారని, పిల్లలందరూ పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆర్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ కవిత, ఉపాధ్యాయులు శిరీష, కవిత, మానస, సమత, సుజాత, ఉష, రమ పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కుల అందజేత



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

గతేడాది భారీ వర్షాలతో ఆసిఫాబాద్ జిల్లా దహెగాంలో వరదలలో గర్భిణీని రక్షించే క్రమంలో చనిపోయిన సింగరేణి రెస్క్యూ సభ్యులు అంబాల రాము, చెలిక సతీష్ కుటుంబాలకు యూనియన్ బ్యాంక్ ఇండియా ద్వారా శనివారం ప్రమాద బీమా చెక్కులను అందజేశారు. వారి కుటుంబాలకు ఆర్కే-5 గని వద్ద రాము సతీమణి స్పందనకు రూ.78 లక్షలు, సతీష్ సతీమణి మమతకు రూ.32లక్షలు, రోడ్డు ప్రమాదంలో చనిపోయిన అచ్చే మొగిలి సతీమణి విజయకి రూ.5లక్షల చెక్కును సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్(పా) బలరాం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా కరీంనగర్ రీజినల్ హెడ్ అరుణ్‌కుమార్, ఏజీఎం ఆత్మారాం, వంశీకృష్ణ, మంచిర్యాల లీడ్ జిల్లా మేనేజర్ మహిపాల్‌రెడ్డి, చీఫ్ మేనేజర్ గౌతమ్, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, రామకృష్ణాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంతోష్, మంచిర్యాల జిల్లా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్, కార్మికులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన కార్మికులకు సన్మానం

నవతెలంగాణ-నస్పూర్

ఎస్ఆర్పి3,3ఏ గనిలో శనివారం పదవీ విరమణ పొందిన కార్మికులను డిప్యూటీ జనరల్ మేనేజర్ పూలమాలతో సత్కరించి శాలువా, మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ ద్వారా వచ్చిన డబ్బులను జాతీయ బ్యాంకుల్లో పొదుపు చేసుకొని భావి జీవితం ప్రశాంతంగా గడపాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గనికి కేటాయించిన లక్ష్యాలను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సాధించాలని తెలిపారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు సేఫ్టీ ఆఫీసర్ మహేందర్, ఎస్ఆర్పి-3 పిట్ సెక్రటరీ రిక్కల గోపాల్, డిప్యూటీ మేనేజర్ చంద్ర మూర్మ్, వెంటిలేషన్ అధికారి అరుణ్ కుమార్, డిప్యూటీ ఎస్ఈ(ఎస్ఎంఎంసి) రామకృష్ణ, సీనియర్ అండర్ మేనేజర్లు మల్లికార్జున్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

తారెత్తిస్తున్న ఎండలు..!

- ఉమ్మడి జిల్లాకు ఆరెంజ్ హెచ్చరిక జారీ
- రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు
- గడప దాటేందుకు జంకుతున్న జనాలు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను ఎండలు భయపెడుతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి భగభగలు ప్రారంభమవుతున్నాయి. ఈ రెండు రోజులుగా రాష్ట్రంలోనే అత్యధిక ఎండలు నమోదవుతున్నట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రతల ప్రభావం కారణంగా ఇప్పటికే వాతావరణశాఖ ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసి ప్రమాద సంకేతాన్ని పంపించింది. రెండు రోజుల క్రితం ఏకంగా 40డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. శనివారం 39.8డిగ్రీలు ఉండటం ఎండ తీవ్రతను తెలియజేస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలో మరింత అధికంగా ఈ ప్రభావం కనిపిస్తోంది. ఆయా చోట్ల వాగులు, వంకలు ఎండిపోవడంతో పశుపక్ష్యాదులు దాహార్తి తీర్చుకునేందుకు ఆపసోపాలు పడుతున్నాయి. తాజాగా ఎండల తీవ్రత దృష్ట్యా జనాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇండ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉంది. అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచనలు చేస్తున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటేనే అనూహ్య మార్పులకు పెట్టింది పేరు. ఇక్కడ వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో అంతుచిక్కని పరిస్థితి. ఇలాంటి పరిస్థితి జిల్లాలో చాలా సందర్భాల్లో తలెత్తుతోంది. నిన్నటి వరకు వడగండ్ల వర్షాల కారణంగా జిల్లా అతలాకుతలమవగా.. తాజాగా ఎండల తీవ్రతతో అల్లాడిపోతోంది. మార్చిలోనే ఎండల ప్రభావం మొదలు కాగా ఏప్రిల్ తొలివారంలోనే తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. గతేడాది వేసవిలో ఏకంగా 46డిగ్రీల వరకు నమోదైన ఉష్ణోగ్రతలు తాజాగా ఈ ఏడాది ఏప్రిల్‌లోనే 40డిగ్రీల వరకు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎండలు అధికంగా నమోదు కావడంతో భూతాపం మరింత పెరిగిపోతోంది. భానుడి ప్రతాపం కారణంగా జనం ఇండ్ల నుంచి బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కూడా ఎండ తీవ్రత కనిపిస్తోంది. దీంతో ఆ సమయాల్లో బయటకు వెళ్లాల్సిన వారు రక్షణ చర్యలతో వెళ్తున్నారు. ముఖ్యంగా రోడ్డుపక్కన చిరువ్యాపారం చేసుకొని జీవించే వారు ఈ ఎండల ప్రభావాన్ని తట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనజీవనం అస్తవ్యస్తంగా మారుతోంది. విద్యుత్ వినియోగం కూడా భారీగానే పెరుగుతోంది. వేడి నుంచి ఉపశమనం కోసం ఇండ్లలో వినియోగం కోసం కూలర్లు, ఏసీలను భలే గిరాకీ లభిస్తోంది. కొబ్బరిబొండాలు, పండ్ల రసాల దుకాణాలు జనంతో కళకళలాడుతున్నాయి.



జాగ్రత్తలు పాటిస్తేనే మేలు

ఎండల తీవ్రత దృష్ట్యా అవసరమైన జాగ్రత్తలు పాటించడమే మేలని వైద్యులు సూచనలు చేస్తున్నారు. ఎండ వేళలో ఇంటిపట్టునే ఉండటం.. అవసరమైన బయటకు వెళ్తే ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే వెళ్లాలని చెబుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ఏటా వడదెబ్బ మరణాలు కూడా భారీగానే నమోదవుతున్న దృష్ట్యా చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. ఎక్కువగా నీటిని తాగడం, పండ్ల రసాలు, తాజా కూరగాయాలను తీసుకోవడం వంటివి పాటించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా బయటకు వెళ్లాల్సిన వస్తే గొడుగు, క్యాపులు తదితర వాటిని తీసుకెళితే బాగుంటుంది. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండటంతో వీటి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంటుంది.

రెగ్యూలర్‌గా నీరు తాగుతూ ఉండాలి : డా.క్రాంతికిరణ్, ఫిజీషియన్, రిమ్స్



జిల్లాలో ఎండల తీవ్రత దృష్ట్యా జనాలు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. బయటకు వెళ్లాల్సి వస్తే ఉదయం 8గంటల్లోపు లేదంటే సాయంత్రం 6గంటల తర్వాత వెళితే బాగుంటుంది. ముఖ్యంగా వదులైన(పల్చటి) తెల్లని దుస్తులు ధరించాలి. జీన్స్ వంటి వాటిని ధరించకూడదు. రెగ్యులర్‌గా నీళ్ల తాగుతూ ఉండాలి. వీటితో పాటు పండ్ల రసాలు తీసుకోవాలి. కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వడదెబ్బకు గురైన వారు భయపడకూడదు. సమీపంలోని ఆస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలి.

సింగరేణి ప్రభావిత గ్రామాభివృద్ధికి సహకరిస్తాం

- శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి భూగర్భ గనుల ప్రభావిత గ్రామమైన కానుకూరు గ్రామ పంచాయతీ అభివృద్ధికి సంస్థ పరంగా సహాయ సహకారం ఉంటుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి హామీ ఇచ్చారు. సర్పంచ్ వెంకటేశ్వర్‌గౌడ్‌తో కలిసి శనివారం గ్రామ పంచాయతీ శివారులో ఆర్చీని ఏర్పాటు చేసి పరిసర ప్రాంతంలో మొక్కలు నాటారు. శ్రీరాంపూర్ ఏరియా పరిధి ఆర్కే-5,ఆర్కే-6 భూగర్భ గనుల ప్రభావిత గ్రామంగా గుర్తించిన సింగరేణి యాజమాన్యం ఇటీవల శ్రీరాంపూర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ వేదిక మీదుగా జీఎం సంజీవరెడ్డి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌తో పాటు స్థానికుల అభ్యర్థన మేరకు కానుకూరు గ్రామస్థుల సౌకర్యార్థం బస్‌షెల్టర్ ఏర్పాటు, రోడ్డు విస్తరణకు సంస్థ పరంగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ పరిధిలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించి అభివృద్ధి పనులకు జీఎం సుముఖత వ్యక్తం చేసినట్లు సర్పంచ్ వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు.

చిరుధాన్యాలపై అవగాహన



నవతెలంగాణ-వేమనపల్లి

మండలం కేంద్రంలోని రైతువేదికలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం అంగన్వాడీ సూపర్‌వైజర్ సువర్ణ, రజిత ఆధ్వర్యంలో నిర్వహించారు. చిరు ధాన్యాలపై అవగాహన, పెరటిలో పండే తాజా కూరగాయల ప్రాముఖ్యత, వాటి పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఏపీఎం ఉమారాణి, ఎఎస్ఎం రాజేశ్వరి, సీసీలు శివరాం, శ్రీధర్, రాజారాం పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, సింగరేణిలో ఎస్అండ్‌పీసీ సిబ్బంది నియామకాలు చేపట్టాలని బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్‌కు బెల్లంపల్లి ఏరియా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ వత్యం రాజాబాబు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కొన్నేళ్లుగా సెక్యూరిటీ గార్డుల నియామకం జరగడం లేదని, సిబ్బంది కొరత వల్ల దొంగతనాలు జరుగుతున్నాయని తెలిపారు. అతి తక్కువగా ఉన్న సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతుందని, దీన్ని నివారించేందుకు సెక్యూరిటీ గార్డుల నియామకాలు చేపట్టాలని కోరారు. సింగరేణిలో ఎస్అండ్‌పీసీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న జనరల్ మజ్దూర్‌లను ఎస్అండ్‌పీసీ సెక్యూరిటీ సిబ్బందిగా ప్రమోషన్‌లు ఇవ్వాలన్నారు. అదేవిధంగా సింగరేణిలో ఎస్అండ్‌పీసీ సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. బెల్లంపల్లి ఏరియా సెక్యూరిటీ సిబ్బంది పోస్టులను డ్యూటీ చేసుకొనే విధంగా ఆధునీకరించాలన్నారు. కార్మికులకు, ఎస్అండ్‌పీసీ సిబ్బందికి, సెక్యూరిటీ గార్డులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్అండ్‌పీసీ సిబ్బంది విధులు నిర్వహించే ప్రదేశంలో కూలర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. సిబ్బందికి షెడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌కె ఇనూస్, ఎస్అండ్‌పీసీ ఏరియా సెక్రటరీ ఎం శ్రీనివాస్, ఎస్అండ్‌పీసీ ఫిట్ సెక్రటరీ ఎండీ వసీమ్, వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ ఆర్ శ్రీనివాస్, గోలేటి ఆస్పత్రి ఫిట్ సెక్రటరీ రమేష్, ఖైరిగూడ ఫిట్ సెక్రటరీ గోపాలకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రయాణికులకు చల్లని నీటి సదుపాయం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వేసవి కాలన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ప్రయాణికులకు చల్లని తాగు నీరు అందించడానికి చైర్మన్, వీసీ, ఎండీ ప్రతి బస్టాండ్‌లో రిఫ్రిజిరేటర్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇందులో భాగంగానే ఆదిలాబాద్ బస్టాండ్‌లో డిపో మేనేజర్ కల్పన ఈ రిఫ్రిజిరేటర్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు ఈ చల్లని నీటి సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డిపో అసిస్టెంట్ ఇంజనీర్ సి.రాజేందర్, ట్రాఫిక్ సూపర్‌వైజర్లు శకుంతల, రాములు, శ్రీరామ్, డీఎం కార్యాలయ సూపరింటెండెంట్ యస్.విలాస్, రిజర్వేషన్ కౌంటర్ ఇన్‌చార్జి హుస్సేన్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియా వార్షిక ఉత్పత్తి 102 శాతం



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో వార్షిక ఉత్పత్తి 102 శాతం సాధించామని జనరల్ మేనేజర్ త్యాగరాజు తెలిపారు. శనివారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి 66.4 లక్షల టన్నులకు 67.9లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 102 శాతానికి చేరుకున్నామని తెలిపారు. మార్చి నెలలో 5.7లక్షల టన్నులకు 8.8లక్షల టన్నులు సాధించి 154 శాతం ఉత్పత్తి సాధించామని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఎప్పుడు లేని విధంగా ఒకే రోజు 33,225 టన్నుల ఉత్పత్తి సాధించామని, అదేవిధంగా మార్చి నెలలో 8.88 లక్షల ఉత్పత్తి సాధించామని, 36,281 టన్నులు డిస్పాచ్ చేశామని తెలిపారు. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 66 లక్షల 40 వేల టన్నులు ఉత్పత్తి సాధిస్తామని తెలిపారు. ఇప్పటివరకు కారుణ్య నియామకాల్లో 3183 మందికి ఉద్యోగ అవకాశం కల్పించామని తెలిపారు. ప్రమాదవశాత్తు దహెగాంలో మరణించిన ఇద్దరు రెస్క్యూ సిబ్బంది కుటుంబానికి చెక్కులను అందజేశామని పేర్కొన్నారు. ఎస్ఆర్‌పి3, ఆర్కే8 గనులకు ఏప్రిల్‌లో ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎంలు అరవిందరావు, చిరంజీవులు, సీనియర్ పిఓ కాంతారావు పాల్గొన్నారు.

ఉచిత సిమ్ కార్డులు పంపిణీ



నవతెలంగాణ - జైనూర్

మహాత్మాగాంధీ ఉపాధి హామీలో పనిచేస్తున్న ఈజీయస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉచితంగా సిమ్ కార్డులు పంపిణీ చేయడం అభినందనీయమని ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్ అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ ప్రభుదయ, ఐకేపీ ఏపీఓ నరేష్‌తో సిమ్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు చేస్తున్న ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్‌కు కూలీ పనిచేస్తున్న ప్రాంతం నుండి ఆధునిక పద్ధతి ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు కోసం సిమ్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కూలీలు చేస్తున్న పనులను ఎప్పటికప్పుడు సమాచారం ఆన్‌లైన్ చేయడానికి ఈ నూతన పద్ధతిని ప్రవేశపెట్టినట్టు తెలిపారు. కూలీలకు అందిస్తున్న సేవలు, వారి దినసరి పనులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయించి ఉపాధిహామీ కూలీలకు న్యాయం చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేసి మండలానికి మంచిపేరు తీసుకురావడానికి ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సూచించారు. కార్యక్రమంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలు పాల్గొన్నారు.

అకౌంట్స్ అధికారులు జాగ్రత్తగా పని చేయాలి



నవతెలంగాణ-నస్పూర్

అకౌంట్స్ విభాగంలో పనిచేసే ఉద్యోగులు, అధికారులు జాగ్రత్తగా పని చేయాలని డైరెక్టర్ ఫైనాన్స్, పా బలరాం అన్నారు. శనివారం ఆర్థిక సంవత్సరం మొదటి రోజు సందర్భంగా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని అకౌంట్స్ విభాగంలో జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రాజిరెడ్డితో కలిసి డైరెక్టర్ బలరాం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అన్ని ఆర్థికాంశాల్లో ప్రతి ఒక్క అకౌంట్స్ ఉద్యోగి, అధికారి జాగ్రత్తగా పని చేయాలన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న అకౌంట్స్ విభాగం వారి పనితీరు బాగుందని, ఇదే విధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఎస్ఓ టు జీఎం త్యాగరాజు, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఎం శ్రీనివాస్, పురుషోత్తమ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఏజెంట్లు ఏవీ రెడ్డి, సత్యనారాయణ, డీజీఎంలు అరవింద రావు, చిరంజీవులు, శివ రావు, ఇంచార్జ్ ఏరియా రక్షణాధికారి వెంకటేశ్వరరెడ్డి, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్‌గౌడ్, వెంకటేష్, నరేష్, పద్మ, అకౌంట్ ఆఫీసర్స్ శేషకుమారి పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన సభా స్థలం పరిశీలన

నవతెలంగాణ - రెబ్బెన

మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ఆత్మీయ సమ్మేళన సమావేశం ఈ నెల 7న నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళన సభ స్థలాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డికి సూచించారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
ఆదివారం 02 ఏప్రిల్ 2023

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీఓ

నవతెలంగాణ-సిరికొండ



తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆర్డీవో రాథోడ్ రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సిబ్బంది కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల నిబద్ధతతో ఉండాలని, వారికి తగు న్యాయం చేసే విధంగా చూడాలని అన్నారు. విధులను సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఆర్డీవోను తహసీల్దార్ సిబ్బంది జ్ఞాపికను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇస్తార్ వర్ష, డిప్యూటీ తహసీల్దార్ శంకర్ నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విలాస్, మండల సర్వేయర్ గణేష్, సాజిద్, దేవిదాస్, నాగోరావ్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పోషక విలువలు

నవతెలంగాణ-కడెం



చిరుధాన్యాలతో చిన్నారులకు సంపూర్ణ పోషక విలువలు లభిస్తాయని బెల్లాల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత అన్నారు. శనివారం మండలంలోని ధర్మాజీపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని కుర్రగూడ గ్రామ అంగన్వాడి కేంద్రంలో చిరుధాన్యాల ఉపయోగం, రక్తహీనతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలలో ఉండే ఐరన్ శాతం గురించి బాలింతలకు, గర్భిణులకు వివరించారు. ప్రతి ఒక్కరు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లల బరువులు ప్రతినెలా తీయాలన్నారు. అనంతరం పోషణ్ పక్వాడ అమలుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బెల్లాల్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆసుపత్రిని పరిశీలించిన మెజిస్ట్రేట్



నవతెలంగాణ-కడెం

ప్రభుత్వ ఆసుపత్రిని ఖానాపూర్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జితిన్‌కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ల్యాబ్, ఎక్స్‌రే విభాగం, మందుల గదిని సందర్శించారు. అటెండెన్స్ రిజిష్టర్‌నుపరిశీలించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రి సిబ్బంది పని వేళలు తదితర వివరాలను డాక్టర్ అనిల్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి గదులను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్మాసిస్ట్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలి



నవతెలంగాణ-కుభీర్

సోమవారం నుంచి జరిగే పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ విశ్వంబర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో ఇన్విజిలేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. 211 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు. ఆయన వెంట మండల విద్యాధికారి బి.చంద్రకాంత్, ఎంపీడీఓ కవిరాజ్, ఇన్విజిలేటర్లు ఉన్నారు.

అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ పూజలు

నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవిని శనివారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి దర్శించుకుని పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు సాదర స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక కుంకుమార్చన జరిపించి హారతినిచ్చి ఆశీర్వదించారు. ఆలయ అధికారులు శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఆర్జీయూకేటి వీసీ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్ కుమార్ ఉన్నారు. నిజామాబాద్ మేయర్ నీతూ కిరణ్ సైతం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు.

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

నవతెలంగాణ-దిలావర్‌పూర్

సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతుండగా అందుకు తగిన పూర్తి ఏర్పాట్లను శనివారం అధికారులు పూర్తి చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్‌లో ఆరు పాఠశాలలకు చెందిన 224 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చీఫ్ సూపరింటెండెంట్ రమణరావు, డిపార్మెంటల్ అధికారి నర్సయ్య పేర్కొన్నారు. 12 మంది ఇన్విజిలేటర్లను నియమించామని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కరీం తెలిపారు. పరీక్షా కేంద్రం చుట్టూ 144 సెక్షన్ ఉంటుందని, ఎవరైన అత్యుత్సాహం చూపితే చర్యలు తప్పవని ఎస్ఐ గంగాధర్ హెచ్చరించారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఇన్విజిలేటర్ల బృందం సమావేశంలో పాల్గొన్నారు. నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్‌లో 192 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ నాగన్న, డిపార్ట్‌మెంటల్ అధికారి లతాంబర్ తెలిపారు. తహసీల్దార్ శ్రీకాంత్ పరీక్షల ఏర్పాట్లను పరిశీలించి ఇన్విజిలేటర్లకు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రానికి 11మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్ఐ పాకాల గీత పేర్కొన్నారు. వీరి వెంట ఆర్ఐ వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయులు, ఇన్విజిలేటర్ల బృందం సభ్యులు ఉన్నారు.

డీఎఫ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదివాసులకు 2006 అటవీ హక్కు చట్టం ప్రకారం అందించిన హక్కు పత్రాలను కాదని, ఆదివాసుల వ్యవసాయ భూములకు వెళ్లే దారిని మూసి వేయడం సరికాదని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు గోడం గణేష్ అన్నారు. వ్యవసాయ భూములకు వెళ్లే దారులను మూసి వేయడాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట శనివారం బాధిత ఆదివాసులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ నేరడిగొండ మండలం చించొలి గ్రామంలోని 60 మంది ఆదివాసులు వ్యవసాయం చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. అయితే ఇటీవల పార్కుల పేరిట ఫారెస్ట్ అధికారులు వ్యవసాయ భూములకు వెళ్లే దారులను మూసివేస్తామని భయభ్రాంతులను గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు ఆదివాసులను ఇబ్బందులకు గురి చేయవద్దని, లేని పక్షంలో డిఎఫ్ఓ కార్యాలయాన్ని వేలాదిమంది ఆదివాసులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాధిత ఆదివాసులు, తుడుం దెబ్బ నాయకులు పాల్గొన్నారు.

బాధిత రైతులకు పంట నష్టపరిహారం అందించాలి

నవతెలంగాణ-బోథ్

వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల రైతులతో కలిసి పంట పొలాలను సందర్శించి వివరాలు సేకరించారు. మండలంలోని టివిటిపల్లె, సోనాల, సాకేర, చింతబోరిలో వందల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందన్నారు. 2020 నుండి రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్, యాసంగి పంటల బీమా పథకాన్ని ఎత్తివేసిందని తెలిపారు. ఏ పంట నష్టపోయినా ప్రతి ఎకరాకు రూ.10వేల పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికైనా క్లస్టర్ వారీగా రైతుల వివరాలు సేకరించి పరిహారం అందించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు శంకర్, సదానందం, పోతన్న, సంఘం మండల అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

- ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్‌రాజ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట చర్యలు చేపట్టామని కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని శిక్షణ సహాయ కలెక్టర్ పి.శ్రీజతో కలిసి పరిశీలించారు. ముందుగా సీసీ కెమెరాల ఏర్పాటు, తరగతి గదులు, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సంఖ్య తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను ఈ నెల 3 నుండి 12 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:50 వరకు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 54 పరీక్షా కేంద్రాలలో 10699 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందులో రెగ్యులర్ 10608 మంది కాగా, బాలురు 5260, బాలికలు 5348 మంది, ప్రైవేట్ 91 మందికి గాను బాలురు 40, బాలికలు 51 మంది ఉన్నారని తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను కేంద్రాలలో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, పరిసరాలలో 144 సెక్షన్ విధించడంతో పాటు, పరీక్షల నిర్వహణ సమయాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల విద్యార్థులు ఆయా పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకునే విధంగా సమయానికి అనుకూలంగా ఆర్టీసీ బస్సులను అదనంగా ఆయా రూట్లలో నడిపించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసి అధికారులకు సూచించామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో డ్యూయల్ డెస్కులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, వైద్య సేవలు వంటి సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలను నిరంతరం పని చేసేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించామన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలోని మన ఊరు- మన బడి కార్యక్రమంలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారిణి టి.ప్రణీత, ప్రధానోపాధ్యాయులు బిక్కుసింగ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దసరా సినిమా నుండి ఆ సన్నివేశాన్ని తొలగించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇటీవల విడుదలైన దసరా సినిమాలో అంగన్వాడీ సెంటర్ల నుండి గుడ్లను దొంగలిస్తూ చిత్రీకరించడం జరిగిందని, దీన్ని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్(సిఐటియు) ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖండిస్తున్నామని జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలను అవమానించడాన్ని ఖండిస్తూ శనివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరి థియేటర్ ఎదుట నిరసన తెలిపారు. దసరా మూవీలో అంగన్వాడీలను కించపరచడం సమంజసం కాదన్నారు. దసరా మూవీ ఆ సన్నివేశాన్ని తొలగించాలని, లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అంగన్వాడీలు అంతా కలిసి పెద్ద ఎత్తున థియేటర్లో సినిమా నడవనివ్వకుండా చేస్తామని హెచ్చరించారు. 40 సంవత్సరాల నుండి అంగన్వాడీలు పోషకాహారం అందిస్తూ గర్భిణులను జాగ్రత్తగా కాపాడుతూ గ్రామస్థాయిలో పనిచేస్తున్నారని, అలాంటి వారిని మూవీలో కించపరుస్తూ చిత్రీకరించారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి వెంకటమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సుభద్ర, ఉపాధ్యక్షురాలు పి.సుభద్ర, జంగుబాయి, కవిత, అనిత పాల్గొన్నారు.

రక్తహీనతకు గురి కాకుండా చూడాలి



నవతెలంగాణ-నార్నూర్

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా రక్తహీనతకు గురి కాకుండా పోషకాహారం అందించాలని జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి అన్నారు. శనివారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన పోషణపక్షం అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. కిశోర బాలికలు రక్తహీనతకు గురికాకుండా తీసుకునే ఆహారం, చిరు ధాన్యాలు, రాగులు, సజ్జల ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. నువ్వులు, గుడ్లతో పాటు రాగిపిండిలో కాల్షియం అధికంగా ఉంటుందని, దధత్వానికి తోడ్పడుతాయని తెలిపారు. అనంతరం పోషకాలు కలిగిన చిరు ధాన్యాలు, కూరగాయల ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన అంగన్వాడీ టీచర్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్ ఆడే సురేష్, ఇన్‌చార్జి సీడీపీవో ఉమాదేవి, సర్పంచ్ గజానంద్ నాయక్, అంగన్వాడీ సూపర్‌వైజర్ ప్రదీపిక, లక్ష్మి, వందన, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, ఫ్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావ్, మర్సుకోల తిరుపతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

యూనివర్సిటీ అకాడమిక్‌పై అధ్యాపకులతో వీసీ సమావేశం



నవతెలంగాణ-బాసర

యూనివర్సిటీలో అకాడమిక్‌పై యూనివర్సిటీ విసి వెంకటరమణ, డైరెక్టర్ సతీష్‌కుమార్ శనివారం యూనివర్సిటీ అధ్యాపకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ వెంకటరమణ మాట్లాడుతూ అకాడమిక్ ఇయర్ పూర్తవుతున్న సందర్భంలో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు, ఎవల్యూషన్ ప్రక్రియ, వేసవి సెలవులు, పునఃప్రారంభ తరగతులు తదితర అంశాలపై సమావేశంలో అధ్యాపకులతో చర్చించారు. స్టూడెంట్ వెల్ఫేర్ చీఫ్ వార్డెన్ సంబంధిత అధికారులతో విద్యార్థుల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకుల సంక్షేమం గూర్చి వివరాలను తెలుసుకున్నారు. గత సంవత్సరం నుండి ఇప్పటివరకు జరిగిన వివిధ కార్యక్రమాలను ఒక బ్రౌచర్ రూపంలో తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇన్‌ఫ్రస్ట్రక్చర్, సివిల్ వర్క్స్, డేటా సెంటర్ పనుల పురోగతిపై ఇన్చార్జి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అసోసియేట్ డీన్స్, హెచ్‌ఓడిలు, వివిధ విభాగాల ఇన్చార్జులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ వీసీ, డైరెక్టర్లకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కృతజ్ఞతలు

యూనివర్సిటీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి 30శాతం అమలు పరిచి రెండో విడత బకాయిలు చెల్లించినందుకు యూనివర్సిటీ ఇన్చార్జి విసి వెంకటరమణ, డైరెక్టర్ సతీష్ కుమార్‌కు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, రాకేష్, పద్మారావు, జావిద్ కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి



నవతెలంగాణ-సారంగాపూర్

స్వర్ణ గ్రామంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లో 4న జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి, మంత్రి పర్సనల్ అసిస్టెంట్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు మాధవ్‌రావు తెలిపారు. శనివారం మండల నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. వాహనాల పార్కింగ్ స్థలం, తాగునీరు, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమ్మేళన సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మాణిక్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ రాంరెడ్డి, నాయకులు హాది, మల్లేష్, రాజేశ్వర్, సోమయ్య, మండలనాయకులు పాల్గొన్నారు.

కార్పొరేట్ తరహాలో నాణ్యమైన విద్య

- ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-ఉట్నూర్

కార్పొరేట్ తరహాలో గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి అన్నారు. ఏకలవ్య మోడల్ పాఠశాలలో 6వ తరగతి అడ్మిషన్ల కరపత్రాలను శనివారం తన ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ గిరిజనలకు నాణ్యమైన విద్యను అందించేందుకు గిరిజన ప్రాంతాల్లో ఏకలవ్య మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గిరిజన విద్యార్థులు ప్రవేశాలు పొందే విదంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఇలాంటి అవకాశాలను గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ పాఠశాల సిబ్బంది ఉన్నారు.

గ్రంథాలయం ఏర్పాటు అభినందనీయం



నవతెలంగాణ-నార్నూర్

తాడిహత్నూర్ గ్రామంలో లహూజి సాల్వే యూత్ అధ్వర్యంలో ముక్తా సాల్వే ఎడ్యుకేషన్ సొసైటీ పేరు మీద గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని వైస్ ఎంపిపి చంద్రశేఖర్, సర్పంచ్ మధుకర్ రాథోడ్ అన్నారు. శనివారం గ్రామంలోని ఎస్‌సి వాడలో యూత్ సభ్యులతో కలిసి గ్రంథాలయాన్ని ప్రారంభించారు. యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. దీంతో పాటు స్వాతంత్ర సమరయోధుల చరిత్ర, భగవద్గీత తదితర పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, ఎవరైన వచ్చి చదువుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ విష్ణు ఫడ్, వ్యాపారవేత్తలు కేంద్రే సంతోష్, కోటగిరి విశాల్, సూర్యవంశీ సుభాష్, పండరి, యూత్ సభ్యులు సూర్యవంశీ శ్రీకాంత్, వాగ్మారే శుభం, ఈరాలే గోపాల్, శశాంక్ పాల్గొన్నారు.

నర్సరీల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు



నవతెలంగాణ-సిరికొండ

నర్సరీల పట్ల నిర్లక్ష్యం చేయొద్దని ఎంపిఓ అతుల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని లచ్చింపూర్-బి గ్రామ సమీపంలోని నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొక్కల సంరక్షణను బాధ్యతతో చేపట్టాలని కోరారు. మొక్కలు ఎండిపోకుండా నిర్వాహకులు చూసుకోవాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మిలాన్ ఉన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ-కుభీర్

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని అంగన్వాడీ కార్యకర్త తిప్ప అరుణ అన్నారు. శనివారం మండలంలోని కాస్రా గ్రామంలో నిర్వహించిన పోషణ పక్వాడ్‌లో భాగంగా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పోషకాహారాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. పోషణ మాసంలో గర్భిణులు చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుష్మ అశోక్, ఉప సర్పంచ్ ఆనందరావు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని చాంద-టిలో మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో శనివారం మైనారిటీ రెసిడెన్షియల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొన్నారు. విద్యార్థులు, మైనార్టీ నాయకులతో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. మైనార్టీల్లో మార్పు తీసుకొచ్చేందుకు మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలతో పాటు మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేసి మెరుగైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, పట్టణ కార్యదర్శి అశ్రఫ్, మైనార్టీ అధ్యక్షులు సలీం పాషా, కో ఆప్షన్ ఏజాజ్, అసిఫ్, నాయకులు, జహురుద్దీన్, సాజిదోద్దీన్, సలీముద్దీన్ పాల్గొన్నారు.

పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎండలు విపరీతంగా పెరిగిన సందర్భంగా మంచినీళ్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. బస్సు సౌకర్యం లేని గ్రామాల విద్యార్థులకు బస్సులు నడుపాలని కోరారు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.

మహిళలు అభివృద్ధి వైపు అడుగులేయాలి

నవతెలంగాణ-దిలావర్‌పూర్



మండల కేంద్రానికి చెందిన రాజుల లక్ష్మి స్వయం ఉపాధి పథకం కింద కేంద్ర ప్రభుత్వం అవార్డు అందుకున్న సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో శనివారం నిర్మల్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ సంతోషి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ముందుండాలని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళలకు పెద్దపీట వేస్తూ స్త్రీనిధి పేరుతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధి వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రజిని వైద్య, ప్రధాన కార్యదర్శి నిర్మల, స్రవంతి, ఉపాధ్యక్షురాలు భూలక్ష్మి, శ్రీలత, అలివేలు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

www.navatelangana.com
నవతెలంగాణ
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
ఆదివారం 02 ఏప్రిల్ 2023

అంతర్జాతీయ యోగా పోటీలకు జిల్లా వాసి ఎంపిక

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికైనట్లు, తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోహర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 25 నుంచి 28వ తేదీలలో రాజస్థాన్ పాత జిల్లాలో జరిగిన యోగ పోటీలలో కాంస్య పథకం సాధించి, అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన వైస్ ఎంపీపీ సత్తార్ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి పద్మ, కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రియాజుద్దీన్, దుర్గం వినోద్‌ను అభినందించారు.

అంబలి పంపిణీ ప్రారంభం

నవతెలంగాణ-రెబ్బెన

మండలకేంద్రంలోని బస్టాండు సమీపంలో దేవర వినోద్ యువసేనా ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి శనివారం అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ పలు రకాల సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఇందిరానగర్‌లోని స్వయంభు మహాంకాళీ దేవి ఆలయ అర్చకులు దేవర వినోద్‌అని కొనియాడారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవరుచుకోవాలన్నారు. ప్రతి ఏడాది అంబలి పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మి సౌందర్య ఆనంద్, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, సింగిల్‌విండో చైర్మన్ సంజీవ్, సర్పంచ్ అహల్యాదేవి, ఎంపీటీసీ మధునయ్య పాల్గొన్నారు.

ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్ష

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్ ఉత్పత్తి, ఉత్పాదకతపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను ఉత్పత్తి, ఉత్పాదకతపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఉత్పత్తి 35 లక్షల టన్నులు లక్ష్యం కాగా 29.2 లక్షల టన్నులను సాధించామని తెలిపారు. గతేడాది 2021-22లో ఉత్పత్తి 24.4 లక్షట టన్నులు సాధించగా ఈ ఏడాది 5 లక్షల టన్నులు అధికంగా సాధించామని తెలిపారు. 2023-24 సంవత్సరానికి వంద శాతం ఉత్పత్తి సాధిస్తామని తెలియజేశారు.

ప్రతి కూలీకి పని కల్పించాలి

నవతెలంగాణ-కౌటాల

ప్రతి కూలీకి పని కల్పించాలని ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ అన్నారు. శనివారం మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో కూడిన పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టంలో ప్రతి కూలీకి పని కల్పించాలని, దీంతో పాటు రైతులకు వ్యవసాయ పనుల్లో ఉపయోగపడే పనులు చేయాలన్నారు. సదరు రోడ్లు, పొలాల చదును, గట్టుల మరమ్మత్తు, కుంటల ఏర్పాటు, చేపల పెంపకం, కుంటలు తదితర పనులు ఉన్నట్టు ఆయన తెలిపారు. జాబ్‌కార్డు లేనివారు దరఖాస్తు చేసుకోవాలని, జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉర్వత్ జీజాబాయి, ఉప సర్పంచ్ బదన్ కల్పన, ఎంపీటీసీ బొమ్మకంటి మనీష్, కార్యదర్శి శ్రావణి, ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి, ఉపాధిహామీ మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

వేణుగోపాల్ స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్

నవతెలంగాణ-రెబ్బెన

ఈ నెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని శ్రీ భీమన్న మైదానంలో 34వ వేణుగోపాల్ స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంటు నిర్వహించనున్నట్టు బెల్లంపల్లి ఏరియా జీఎం జి.దేవేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలో రాష్ట్రాల్లోని జట్లతో పాటు కోల్‌బెల్టు జట్లు టోర్నమెంటులో పాల్గొననున్నాయని తెలిపారు. ఈ నెల 4వ తేదీన ఉదయం 8 గంటలకు టోర్నమెంటు ప్రారంభమై ఆరో తేదీ మధ్యాహ్నం 12 గంటలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలోని క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని టోర్నమెంటును విజయవంతం చేయాలని కోరారు.

నేవీలో ఉద్యోగం సాధించిన పవన్‌కు స్వాగతం పలికిన గ్రామస్తులు



నవతెలంగాణ-కౌటాల

మండలంలోని బోదంపెల్లి గ్రామానికి చెందిన ఎర్ర నాగేష్-జయమ్మ దంపతుల కుమారుడు పవన్‌కు శనివారం కుటుంబసభ్యులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. పవన్ ఇటీవల ఇండియన్ నేవీలో శిక్షణ పూర్తిచేసుకొని ఒడిస్సా రాష్ట్రంలో ఉద్యోగం సాధించాడు. ఉద్యోగంలో చేరిన తర్వాత మొదటిసారి గ్రామానికి రావడంతో గ్రామస్తులు, తోటి స్నేహితులు పవన్‌కు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. దేశం కోసం సేవ చేయాలనే పట్టుదలతో నేవీలో ఉద్యోగం సాధించానని, ఉద్యోగ సాధన కోసం చాలా కష్టాలు పడినట్టు, కుటుంబం ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడి తనను చదివించి ఉద్యోగం సాధించేలా శాయశక్తుల సాయమందించిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదన్నారు. నేవీలో ఉద్యోగం రావడం దేశ సేవ చేస్తున్న ఆనందం చాలా సంతోషంగా ఉందని పవన్ అన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బెజ్జూర్

మండలకేంద్రంలో సీఎం కేసీఆర్, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటానికి శనివారం కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సీఆర్‌టీల ప్రధాన కార్యదర్శి జరపుల విజేశ్ మాట్లాడుతూ కాంట్రాక్టు సీఆర్‌టీలకు రాష్ట్ర ప్రభుత్వం 12 నెలల వేతనాలు విడుదల చేసిందని, మారుమూల ప్రాంతాల్లో 19 సంవత్సరాలు పనిచేసిన సీఆర్‌టీలకు వేతనాలు చెల్లించడం హర్షనీయమన్నారు. గతంలో 10.5 వేతనాలు చెల్లించేవారని, ప్రస్తుతం 12 నెలల వేతనం చెల్లించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సీఆర్‌టీలు ప్రేమ్‌సాగర్, సింధు, రేఖ, రమేష్, చామంతి, బాలాజీ, రవీందర్, సురేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీడీఓ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఎంపీడీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు రెబ్బెన ఎంపీడీఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రెబ్బెన మండలంలోని పలు సమస్యలు వారి మధ్య చర్చకు వచ్చాయి.

గుర్తింపు ఎన్నికల్లో

టీబీజీకేఎస్, ఏఐటీయూసీలను ఓడించాలి

- హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్



నవతెలంగాణ-నస్పూర్

చీకటి ఒప్పందం చేసుకొని సింగరేణి కార్మికులకు ద్రోహం చేస్తున్న టీబీజీకేఎస్, ఏఐటీయూలను రానున్న గుర్తింపు ఎన్నికల్లో ఓడించాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. ఎస్ఆర్పీ-1 గనిలో ఫిట్ కార్యదర్శి రేగుంట సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కార్మికుల పదవి విరమణ వయసు 60 సంవత్సరాల నుండి 61 సంవత్సరాలకు పెంచిన సందర్భంగా పెంచిన సంవత్సరానికి సీఎం పీఎఫ్, గ్రాట్యూటీ, పెన్షన్ కార్మికులకు వర్తించకుండా కేవలం 60 సంవత్సరాల వరకే పాత పద్ధతిలో కొనసాగే విధంగా టీబీజీకేఎస్ ఏఐటీయూసీ సంఘాలు కలిసి గత సంవత్సరం జులై 19వ తేదీన యాజమాన్యంతో చీకటి ఒప్పందం చేసుకొని కార్మికులకు ద్రోహం తలపెట్టాయని ఆరోపించారు. టీబీజీకేఎస్ ఏఐటీయూసీలు చేసుకున్న ఒప్పందం వల్ల పదవి విరమణ పొందే కార్మికులు రూ. 5000 నుండి 10000 వరకు పెన్షన్ నష్టపోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఎస్ఆర్పీ-1 గనిలో గాలి సరఫరా లేక కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, గతంలో ఉన్న సేఫ్టీ డిపార్ట్మెంట్ పూర్తిగా ఎత్తివేసి అందులో పనిచేస్తున్న వారిని వేరే సెక్షన్లకు మార్చి కేవలం యాజమాన్యానికి అనుకూలమైన వ్యక్తులను, సూపర్‌వైజరును సేఫ్టీ డిపార్ట్మెంట్లో ఉంచుకొని సర్ఫేస్ నందు గాలికి తిప్పుతున్నారన్నారు. కార్మికులకు వస్తువులు భద్రపరచుకోవడానికి కబోర్డ్‌లు ఏర్పాటు చేయడం లేదని, నాణ్యమైన బూట్లు ఇవ్వడం లేదని, కోల్ కటర్లకు బిట్లు, డ్రిల్ రౌండ్‌ల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. గని సమస్యలపై హెచ్ఎంఎస్ నాయకులు, కార్యకర్తలు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే టీబీజీకేఎస్, ఏఐటీయూసీ సంఘాలు యాజమాన్యంతో కలిసి హెచ్ఎంఎస్ కార్యకర్తలను సెక్షన్లు మారుస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ జీవన్ జోయల్, కార్యదర్శి తిప్పారావు సారయ్య, సెంట్రల్ నాయకులు రాజలింగు, దుర్గం లక్ష్మణ్, ఐతే వెంకటస్వామి, నామాల శ్రీనివాస్, మీస కొమురయ్య, అశోక్, క్రాంతి, శ్రీనివాస్, తన్వీర్, స్వర్ణ కిరణ్ రెడ్డి, నవీన్, యువ కార్మిక నాయకులు శ్రీను, సురేష్, అక్షయ్, వెంకటేష్ ,ప్రేమ్ కుమార్, ప్రదీప్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

- న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ అన్నారు. బాబాపూర్ రోడ్డులో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు అతిగా మొబైల్ ఫోన్లు వాడకం తగ్గించుకోవాలని సూచించారు. అప్పుడే చేసే పని మీద ధ్యాస ఉంటుందన్నారు. చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గతంలో మాదిరి కాకుండా ప్రస్తుతం ఆన్‌లైన్ విధానంలో కోర్టు సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎవరైనా కోర్టులో తమ తరఫున లాయర్‌లను పెట్టుకోలేని పరిస్థితిలో ఉంటే వారికి ఉచిత న్యాయ సహకారం లభిస్తుందని దీనిని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మంచి బుద్ధులు నేర్పే బాధ్యత ఉపాధ్యాయులపై తల్లిదండ్రులపై ఉంటుందన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్లు రాజీవ్‌రెడ్డి, విద్యాసాగర్, ఏఎస్సై వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

జిల్లాలో 30 పోలీస్ ఆక్ట్ పొడగింపు

- ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్‌కుమార్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు పోలీస్ ఆక్ట్ 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగ్‌లు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదని సూచించారు. నిషేధిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు, ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగోల్పే ఎటువంటి ఆయుదములను వాడరాదన్నారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్‌లను, జనసమూహం ప్రోగు చేయటం నిషేధం అని, రాళ్ళను జమ చేయుట దరించి సంచరించుట వంటివి నిషేధం అని, లౌడ్ స్పీకర్‌లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధం అని తెలిపారు. పబ్లిక్ అడ్రసింగ్ కోసం వాడు ప్రచార రథములు మైకులు అనుబంధ పరికరాలు అన్ని కూడా నిషేధించబడినవని ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 30 ఆక్ట్ అమల్లో ఉన్నందున నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే ఈ నియమ నిబంధనలు విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు, మిలిటరీ అధికారులకు, విధినిర్వహణలో ఉన్న హోంగార్డ్స్, అంత్యక్రియ ఊరేగింపులకు వర్తించవని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు పోషకాహార లోపం తలెత్తకుండా ఉండేందుకు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్లు సుమిత్రా, సాధన సూచించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పాకీజానగర్ కేంద్రంలో లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. సెంటర్ పరిధిలోని గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుమిత్రా, సాధన, ఆశా వర్కర్ ఆశిక, పాల్గొన్నారు.


కాగజ్‌నగర్ రూరల్‌లో...

తాండూర్ : మండలంలోని రాజీవనగర్. ఎన్టీఆర్ కాలని అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మమత, స్వరూపరాణిలు పిల్లల పెరుగుదల పర్యవేక్షణపై తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు తమ పరిధిలోని పిల్లలందరి ఎదుగుదలపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఆరోగ్యకారమైన శిశువు ప్రదర్శన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన పిల్లల తల్లిదండ్రులకు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో, అంగన్వాడీ టీచర్ సుజాత, పావని పాల్గొన్నారు.


జన్నారంలో...

జన్నారం : గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తప్పనిసరిగా తృణధాన్యాలు పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని, మండలంలోని అక్కపల్లిగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ నాయక్ అంగన్‌వాడీ టీచర్ తోకల సరస్వతి అన్నారు. శనివారం పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు తృణధాన్యాలపై అవగాహన కల్పించారు. మంచి ఆహారం తీసుకున్నప్పుడే పుట్టిన, పుట్టబోయే పిల్లలు ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. అనంతరం మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు ఎత్తులతోపాటు జబ్బా చుట్టుకొలతను తీశారు.

కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లిస్తోంది

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో అభివృద్ధి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్ళిస్తోందని ఆంధ్రప్రదేశ్ బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ ప్రవాస్ ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ తుమ్మల పద్మజాలక్ష్మీ విమర్శించారు. శనివారం ఆసిఫాబాద్ మండలంలోని దస్నాపూర్, ఎల్లారం అంగన్వాడీ సెంటర్లను, ఆడ పీహెచ్‌సీ, జిల్లా కేంద్రంలోని సీహెచ్‌సీ ఆస్పత్రులను పరిశీలించి జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీనివాస్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహిళల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంటే లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కుని తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని డిల్లీలో ఎమ్మెల్సీ కవిత తాకట్టుపెట్టారని మండిపడ్డారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సెంట్రల్ గవర్నమెంట్ పూర్తి స్థాయిలో నిదులు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. పక్క భవనాలు లేక అద్దె భవనాల్లో అంగన్వాడీ సెంటర్లు నడుస్తున్నాయని, సౌకర్యాలు కల్పించడంలో ఎందుకింత నిర్లక్ష్యం అంటూ ప్రశ్నించారు. ఆసిఫాబాద్ గవర్నమెంట్ హస్పటల్‌లో సరిపడా డాక్టర్లు, స్టాఫ్ రిక్రూట్ మెంట్ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని, ప్రజలకు మెరుగైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జిల్లా కేంద్రంలోని హస్పటల్ లో 47 మంది డాక్టర్లకు గాను కేవలం 10 మంది మాత్రమే ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కుంరం వందన, ప్రధాన కార్యదర్శి సేర్ల మురళీధర్, ధోని శ్రీశైలం, ఇంధానీ సర్పంచ్ కోట్నాక నిర్మల, ఎంపీటీసీ మాధవి, మండల అధ్యక్షుడు గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోమ్మెన శ్రావణ్ గౌడ్ పాల్గొన్నారు.



ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని మహిళలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో, మహమ్మదాబాద్ గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్కల ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని ఆయా కేంద్రాల్లో శిక్షణ తీసుకుంటున్న మహిళలకు కూర్చోవడానికి కుర్చీలు, స్టూళ్లు లేకపోవడంతో వారికి ఉచితంగా కుర్చీలను స్టూళ్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి శిక్షణ తీసుకుంటున్న మహిళలకు కత్తెరలు ఇతర సామాగ్రిని అందించాలని కోరుతున్నామన్నారు. ఈ ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం 90 రోజులు ఉంటుందన్నారు. రెండు సెంటర్లలో 25 చొప్పున 50 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం ఆ మహిళలకు కుట్టు మిషన్ ను ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు జూల సాంబయ్య, వంగల రాజు, జూల శంకర్, టి.నరసయ్య, భూమన్న శ్రీను పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి భూమిపూజ



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

రాస్పల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి శనివారం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు భూమిపూజ చేశారు. ఐటీడీఏ నిధులు రూ.ఐదు లక్షల వ్యయంతో భవన నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బోమ్మెల పద్మకిషన్, ఎంపీపీ శంకరయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్ధిక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజ్జి వాసుదేవ్, ఉపసర్పంచ్ సంపత్, ఐటీడీఏ ఏఈ బద్రోద్దిన్, మాజీ జడ్పీటీసీ మౌల్కార్ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు రాజన్న, రామన్న, కొండయ్య, గుండయ్య, తిరుపతి, పెంటయ్య, సత్తన్న, మల్లేష్ పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన యువత



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని చర్లపల్లి గ్రామంలో బాణాల విజయ కుటుంబానికి మండల యువకులు తోచిన సాయం చేసి మాతవత్వాన్ని చాటుకున్నారు. బాణాల విజయ ఇంట్లో టేబుల్ ఫ్యాన్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో వస్తువులు కాలిపోగా, ఆమె తల్లి చేతులకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న జన్నారం మండల యువ నాయకులు శనివారం బాణాల విజయ ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆమెకు నిత్యవసర సరుకులను, బట్టలను నగదు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జంగం సంతోష్, ఇప్ప రాకేష్, కలీం, మంద రాజేష్, గవ్వల శ్రీకాంత్, భావనల హేమంతచారి, సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు రక్షణ పట్ల షీ టీం అవగాహన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థినులకు రక్షణ పట్ల షీ టీం సభ్యులు జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్‌ఛార్జి సునీత మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఎవరైనా ఈవ్‌జింగ్, ర్యాగింగ్ వంటి వాటి బారిన పడితే డయల్ 100 లేదా మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 8712670564కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి సెల్ ఫోన్ వినియోగం తగ్గించాలని, అమ్మాయిలకు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు. అబ్బాయిలలో మార్పు అవసరమని, కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సమాజంలో జీవించే విధానాలు ఇతరులతో సంబాశించే నైపుణ్యాలపై ఆమె వివరించారు. అదేవిధంగా ప్రస్తుత కాలంలో మొబైల్ వాడకం వల్ల ఉపయోగాలు, నష్టాల గురించి విద్యార్థులకు అవగహన కల్పించారు. సమాజంలో ఉన్న చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా మోసం చేయాలనే ఉద్దేశ్యంతో చనువుగా ప్రవర్తిస్తే షీ టీం నంబర్‌కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు స్వప్న శ్రీలత పాల్గొన్నారు.

రేపు పశువుల సంత వేలం

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని గోయగావ్ గ్రామ పంచాయతీలో ఈ నెల మూడో తేదీన పశువుల సంత వేలం పాటను నిర్వహించనున్నట్లు సర్పంచ్ దౌలత్‌రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికీ బియ్యం అందాలి

- ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ రాజేశం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జాతీయ ఆహార భద్రత పథకం కింద రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఇన్‌ఛార్జి అధికారి తారామణితో కలిసి రేషన్ డీలర్లు, జీసీసీ సేల్స్ మెన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ పోర్టబిలిటీ షాపులు, ఆన్లైన్ సౌకర్యం లేని రేషన్ షాపుల డీలర్లు అర్హత గల ప్రతి లబ్ధిదారునికి పంపిణీ చేయాలని, ప్రతి డీలర్ బ్యాక్ లాగ్ సరుకుల వివరాలు వెంటనే సంబంధిత అధికారులకు అందించాలని ఆదేశించారు.

పేద కుటుంబాలకు స్వయం ఉపాధి రుణాలు ఇవ్వాలి

నవతెలంగాణ-కాసిపేట

అర్హులైన ముస్లీమ్ పేద కుటుంబాలకు మైనార్టీ స్వయం ఉపాధి రుణాలు ఇవ్వాలని బీజేపీ మండల ఇన్‌ఛార్జి ఆటకపురం రమేష్ డిమాండ్ చేశారు. శనివారం భారతీయ జనతా పార్టీ కాసిపేట శాఖ మైనార్టీ మోర్చా అధ్యక్షులు యూసఫ్ ఆధ్వర్యంలో అర్హులైన వారికి న్యాయం చేయాలని ఎంపీడీఓ అలీం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రెండు యూనిట్లు ఇవ్వడం చాలా బాధాకరఅని, 100కు పైగా ముస్లిం కుటుంబాలు ఉన్న నేపథ్యంలో యూనిట్లను పెంచి అర్హులైన ముస్లిం సోదరులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సూరం సంపత్ కుమార్, మండల ఉపాధ్యక్షులు బాకీ నరేష్, పోషం, ఓబీసీ మండల అధ్యక్షులు పెద్దపల్లి శంకర్, గిరిజన మోర్చా నాయకులు నాతం వెంకటేష్ పాల్గొన్నారు

సింగరేణి కార్మికుల పని వేళలు సవరించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్

నవతెలంగాణ-రెబ్బెన

ఎండ తీవ్రత పెరుగుతుండడంతో సింగరేణి కార్మికుల పని వేళలు మార్చాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యానికి బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల సంక్షేమంపై లేదన్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఉష్ణోగ్రత పెరుగుతుండడంతో కార్మికులు వడదెబ్బకు, అనారోగ్యానికి గురయ్యే అవకాశముందన్నారు. వెంటనే పని వేళలు మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు యాజమాన్యం మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అదేవిధంగా చల్లని మినరల్ వాటర్ అందజేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికుల కుటుంబాలకు చల్లని మినరల్ వాటర్ సరఫరా చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

కాంప్లెక్స్‌డే ఆటల పోటీల్లో పోతగూడ విద్యార్థుల ప్రతిభ

- ఛాంపియన్‌షిప్ అందుకున్న హెచ్ఎం జైవంత్‌రావు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మామిడిగూడ కాంప్లెక్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలో ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఎస్ఎల్‌సి పోతగూడ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. శుక్రవారం రాత్రి ఉట్నూర్ ఐటీడీఏ కాంప్లెక్స్‌లో పాఠశాల కాంప్లెక్స్ డే నిర్వహించారు. వేడుకల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. స్పూన్, లాంగ్‌జంప్‌లో కుమ్ర అయ్యు 5వ తరగతి మొదటి బహుమతి, లాంగ్ జంప్‌లో ఎం.దశరత్ 5వ తరగతి ద్వితీయ బహుమతి, హైజంప్‌లో నగేష్ 4వ తరగతి ద్వితీయ బహుమతి, బాలికల విభాగంలో పి.జంగుబాయి 4వ తరగతి మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి అనుసుయ 4వ తరగతి, హైజంప్‌లో ఎం జంగుబాయి 4వ తరగతి మొదటి బహుమతి సాధించారు. ఈ బహుమతలును మామిడిగూడ పీజీహెచ్ఎం అశోక్ చేతులు మీదుగా అందజేశారు. అనంతరం ఎస్ఎల్‌సి పోతగూడ హెచ్ఎం కే జైవంత్‌రావుకు చాంపియన్‌షిప్ అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కుమ్రరావు, ఎస్‌సీటీ ఆత్రం ప్రహ్లాద్, సిఆర్‌టి ఏ.గజానంద్, సిబ్బంది విఠల్‌నాయక్ పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలం డబ్బా గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 10 వ తరగతి చదువుతున్న 22 మంది విద్యార్థులకు జామెట్రీ బాక్స్ కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందుండాలని కోరారు. పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. కన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. 10వ తరగతి పరీక్షల రాసేందుకు వెళుతున్న విద్యార్థులకు 6 రోజుల పాటు పరీక్ష కేంద్రానికి సొంత ఖర్చుతో వాహనాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో పాటు డబ్బా గ్రామ పాఠశాల నుంచి పరీక్షలలో విజయం సాధించి, ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి 1000 నగదుతో పాటు శాలువాతో సత్కారం చేస్తామని విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ ఎద్దు ప్రకాశ్, యూత్ ప్రధాన కార్యదర్శి తూమోజు వెంకటేష్, సభ్యులు శ్రీకాంత్, యువ నాయకులు దుర్గం విజయ్ పాల్గొన్నారు.

హాజీపూర్ ఎస్సై బదిలీ

నవతెలంగాణ-హాజీపూర్

హాజీపూర్ ఎస్సై ఉదయ్ కిరణ్ బదిలీ అయ్యారు. శనివారం కమిషనరేట్ పరిధిలో గల 20 మంది ఎస్సైలకు స్థానచలనం కలిగింది. ఇందులో భాగంగా హాజీపూర్ ఎస్సై ఉదయ కిరణ్ కుమురంభీం జిల్లాకు బదిలీ అయ్యారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న జే.నరేష్ కుమార్ హాజీపూర్‌కు బదిలీపై రానున్నారు.

జడ్జిగా ఎంపికైన యువకుడికి సన్మానం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని కోమటిచేను గ్రామ పంచాయతీలోని కొత్త వరిపేటకు చెందిన బానోత్ రాజేశ్వర్ అనే యువకుడు జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కాగా గ్రామస్తులు ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంటెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నుంచి జూనియర్ సివిల్ జడ్జిగా ఉద్యోగం సాధించడం ఎంతో గర్వకారణమని, చదువుతోనే ఉన్నత స్థాయికి చేరవచ్చని అందరూ చదువుకోవాలని సూచించారు. జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన బానోత్ రాజేశ్వర్ మాట్లాడుతూ మా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జాబ్ సాధించానని, గ్రామంలోనే యువకులకు తన వంతుగా చదుకోవడానికి సహయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం సూర్య ప్రకాశ్, వార్డ్ సభ్యుడు బానోత్ లక్ష్మణ్ పాల్గొన్నారు

లింగాపూర్‌లో కంటి వెలుగు విజయవంతం

నవతెలంగాణ-జైనూర్

లింగాపూర్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని కంటి వెలుగు క్యాంపు వైద్యాధికారి నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలో కంటి వెలుగు కార్యక్రమంలో నేటి వరకు కంటి పరీక్షలు నిర్వహించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 13 గ్రామ పంచాయతీల్లో సుమారు 13 వేల వరకు జనాభా ఉందన్నారు. అందులో కంటి వెలుగు కార్యక్రమానికి 5641 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. అందులో దగ్గర చూపు లోపం ఉన్న వారు 643 మంది, దూరం చూపు లోపం ఉన్న వారు 732 మందికి కంటి అద్దాలను ఇవ్వడం జరిగిందన్నారు. దృష్టిలోపం ఉన్నవారు మొత్తం 710 మంది ఉన్నారన్నారు. అందులో కంటి అద్దాలు అవసరమున్న వారికి మండలవ్యాప్తంగా ప్రభుత్వం నుండి పెట్టిన ఆర్డర్‌లో 266 మందికి అద్దాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. శస్త్రచికిత్స అవసరమున్న 335 మందిని గుర్తించినట్టు తెలిపారు. మండలవ్యాప్తంగా ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాల ప్రకారం 47 రోజుల వరకు మండలంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించి విజయవంతం చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో క్యాంపు సూపర్‌వైజర్ జాదవ్ గణేష్, ఆప్తోమెట్రిక్ గణేష్, ఫార్మాసిస్టు శ్రీధర్, హెల్త్ అసిస్టెంట్ సంతోష్ పాల్గొన్నారు.

'50 లక్షల మొక్కలు నాటుతున్నాం'



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి వ్యాప్తంగా ఏటా 50 లక్షల మొక్కలు నాటుతున్నామని డైరెక్టర్ ఫైనాన్స్, పా బలరాం అన్నారు. శనివారం ఉదయం కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదం, రెస్క్యూ ఆపరేషన్‌లో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ఆర్కే-5 గని ప్రాంగణంలోవారి సాలరీ అకౌంట్ ఉన్న బ్యాంక్‌ల నుంచి ప్రమాద బీమా రూపంలో లభించే చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఆర్కే-5 గని ప్రాంగణంలో గతంలో వారు స్వయంగా 500 మొక్కలు నాటి ఏర్పాటు చేసిన బలరాం వనాన్ని ఆయన పరిశీలించారు. తను నాటిన పండ్ల మొక్కలు దాదాపుగా అన్నీ ఎదగటం చూసి ఆనందించారు. అంతకు ముందు పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో మైదానంగా ఉన్న నెల ఇప్పుడు ఒక హరితవనంగా ఏర్పడిందని ఆనందం వ్యక్తపరిచారు. ఏదో మొక్కుబడిగా మొక్కలు నాటి చేతులు దులుపుకోవడం కాక నాటిన ప్రతీ మొక్క చెట్టుగా ఎదిగేలా ఆర్కే-5 గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్ నేతృత్వంలో, ఏజెంట్ ఏవి రెడ్డి పర్యవేక్షణలో, శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి పూర్తి సహకారంతో తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్ఫూర్తితో తలపెట్టిన హరితహారాన్ని సింగరేణి అన్ని ప్రాంతాల్లో ఒక ఉద్యమంలా నిర్వహిస్తుందని అన్నారు. ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా ఖాళీ ప్రదేశాల్లో నాటిన మొక్కలతో ప్రకృతి చిట్టడువులుగా అవతరించాయన్నారు. ఇక ప్రతి ఏటా ఒక సామాజిక బాధ్యతతో సింగరేణి సంస్థ సింగరేణి వ్యాప్తంగా 50 లక్షలకు పైగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి, టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, గ్రూపు ఏజెంట్ ఏవి రెడ్డి, ఎస్ఓటు జీఎం త్యాగరాజు, మేనేజర్ అబ్దుల్ ఖదీర్ టీబీజీకేఎస్ యూనియన్ ప్రతినిధులు అన్నయ్య, ఏనుగు రవీందర్‌రెడ్డి, ఆర్కే-5 ఉద్యోగులు, అధికారులు, ఫిట్ సెక్రటరీలు మహేందర్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు ఏర్పాటు పూర్తి



నవతెలంగాణ-తాండూర్

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి ఈనెల 11వరకు జరగనున్న నేపథ్యంలో పరీక్షలకు సంబందించిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు. తాండూర్ పరీక్ష కేంద్రంకు చీఫ్ సూపరెండెంట్ గాడి శ్రీనివాస్, డిప్పార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా కె.కృష్ణమూర్తి నియమించామన్నారు. కేంద్రంలో 161 బాలురు, 119 బాలికలు మొత్తం 200 మంది విద్యార్థులు హాజరు కానున్నాట్లు తెలిపారు. అదే విధంగా 30 35 సెంటర్లలోని పరీక్ష కేంద్రనకు సీఎస్‌గా పి.వెంకటస్వామిని నియమించగా కేంద్రంలో 144 బాలురు, 83 మంది బాలకలు 227 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. మండలము నుండి బాలురు 305, బాలికలు 202 మొత్తం 507 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్ ఇతర అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు అందరు ఉదయం 8:30 నుంచి పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని, 9:35 తర్వాతా ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులకు లోనికి అనుమతించరని తెలిపారు.

జన్నారం : ఈనెల 3వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు మండల కేంద్రంలో, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో మొత్తం 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ బాలుర పాఠశాల, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, బాలికల పాఠశాల, లిటిల్ హాండ్స్ ప్రైవేట్ పాఠశాల, నాలుగు పరీక్ష కేంద్రాల్లో మొత్తం, బాలురు 322 బాలికలు 325 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. 37 మంది ఇన్విజిలేటర్లను నాలుగు సిట్టింగ్స్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఆయా సెంటర్ల అన్ని రకాల సదుపాయాలు కల్పించామన్నారు. విద్యార్థులు మంచి వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.



సమావేశానికి అందరూ హాజరుకావాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

మండలాభివృద్ధి కోసం ప్రతి నెల మొదటి శనివారం, మూడో శనివారం నిర్వహించే మండలస్థాయి సమావేశానికి బాధ్యత గల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలనే ఉద్దేశ్యంతో కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని రైతువేదికలో మండలస్థాయి సమీక్ష సమావేశం ఎంపీపీ చునార్కర్ సువర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి నాలుగు శాఖలకు సంబంధించిన అదికారులు హాజరుకావాల్సి ఉండగా కేవలం వైద్యాధికారిని, మిషన్ భగీరథ, ఐసీడీఎస్ శాఖల అధికారులు హాజరయ్యారు. మిగతా టెక్నికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించిన ఏ ఒక్క ఏఈలు పాల్గొనలేదు. అలాగే 16 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లలో కేవలం ముగ్గురు, 8 మంది ఎంపీటీసీలకు కేవలం ఇద్దరే హాజరయ్యారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నేరేటి రేఖ, ఎంపీడీఓ ఎన్.రాజేశ్వర్, సీడీపీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

కౌటాల : అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి గ్రామాల్లో సమస్యలన్నీ పరిష్కరించాలని ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల సర్పంచ్‌లు వారివారి గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్నందున ఏ ఒక్క గ్రామంలో కూడా తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఆరోగ్య సేవలు, ఉపాధిహామీ పనులు, అభివృద్ధి పనులు, పారిశుధ్య పనులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు అందే సేవలు, వ్యవసాయ పనులు, సీసీ రోడ్ల నిర్మాణం తదితరాలపై ప్రజా ప్రతినిధులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదని ఎంపీపీ అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ మౌనిక పాల్గొన్నారు.



పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని రైతువేదికలో పోలీసులు మీకోసంలో భాగంగా మండలంలోని పదో తరగతి విద్యార్థులకు శనివారం ఆసిఫాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ ప్యాడ్లు, పెన్నులు, కంపాక్సు బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని, అధైర్య పడకుండా, భయాందోళనలకు గురికాకుండా వంద శాతం ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అలాగే జిల్లాతో పాటు రాష్ట్రంలో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆయన విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎంఈఓ మనుకుమార్, ఎస్ఐ సాగర్ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండలంలోని కమ్మర్‌గాం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఎస్సై విజయ్ శనివారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల మూడో తేదీ నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని వారికి సూచించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వాలీబాల్ కిట్లును అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తాండూర్ : పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాండూర్ కేజీబీవీలో శనివారం పరీక్షల సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దత్తు మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి పదవ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులకు ఒత్తిళ్లకు గురికాకుండా సమయపాలంతో పరీక్షలకు హాజరు కావాలన్నారు. మంచి ఉత్తీర్ణత సాధించి మండలానికి మంచి పేరు తేవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పురుషోత్తంగౌడ్, మాజీ జడ్పీటీసీ మంగపతి సురేష్ బాబు, ఎలుక రామచందర్ ఎస్ఓ కవిత, సుమన పాల్గొన్నారు.

భుక్తాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

పట్టణంలోని భుక్తాపూర్ అంగన్‌వాడీ-7వ కేంద్రంలో భుక్తాపూర్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు శనివారం పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ ప్రాజెక్ట్ సీడీపీఓ వనజ ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు తప్పనిసరిగా పోషక విలువలు కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. చిన్నారుల్లో రక్తహీనత, పోషకాహార లోపం రాకుండా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహన సాగుతోందని తెలిపారు. అనంతరం పోషకాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భుక్తాపూర్ అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పనిచేయని అధికారులను ఉపేక్షించేది లేదు

- జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పనిచేయకుంటే ఆయా శాఖల అధికారులను ఉపేక్షించేది లేదని ఆసిఫాబాద్ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు హెచ్చరించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్వహించే సమీక్ష సమావేశంలో భాగంగా శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మల్లికార్జున్ అధ్యక్షతన విద్యుత్, మిషన్ భగీరథ, అంగన్‌వాడీ, ఐకేపీ శాఖలపై నిర్వహించిన సమీక్ష సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ రవీందర్ సమావేశాలకు హాజరు కాకపోవడం సమస్య పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో ఆయనను రానున్న సర్వసభ్య సమావేశంలో సరెండర్ చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అధికారులు నిర్దేశించిన పనిని అనుకున్న సమయంలో పూర్తి చేయాలని లేదంటే ఉపేక్షించేది లేదన్నారు. మండలంలో వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథలో ఉన్న ఇబ్బందులను సరిచేయాలని అధికారులకు సూచించగా ఆరవ తేదీ వరకు సరి చేస్తామని సమాధానం ఇచ్చారు. మండలంలోని రౌటసంకెపెల్లిలో ధాన్ ఫౌండేషన్ వ్యవహారాలపై సోమవారం విచారణ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యుత్ కోతలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గాధవేని మల్లేష్, ఎంపీడీఓ శశికళ, సర్పంచ్ భీమేష్, దినకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మతోన్మాద అనుకూల విధానాలను వ్యతిరేకించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద అనుకూల విధానాలను ప్రతీ ఒక్కరు వ్యతిరేకించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు కోరారు. శనివారం ఆయన కాగజ్‌నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనీ, సర్దార్ బస్తీ, సర్‌సిల్క్ కాలనీ, త్రైబనగర్, పెట్రోల్‌పంపు ఏరియా, సంఘం బస్తీ ఏరియాలలో పర్యటించి వివిధ రంగాల అసంఘటితరంగ కార్మికులతో మాట్లాడారు. గత ఎనిమిదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత సంఘాల పిలుపు మేరకు గ్రామ స్థాయి నుండి మొదలు కొని రాష్ట్ర స్థాయి వరకు ప్రజలను చైతన్యవంతులను చేసినట్లు తెలిపారు. ఈ నెల ఐదో తేదీన ఢిల్లీలో ఛలో పార్లమెంట్ కార్యక్రమం చేపడుతున్నామని, దీనికి అన్ని రంగాల కార్మికులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, నాయకులు చంద్రయ్య పాల్గొన్నారు.

జీపీలను ఓడీఎఫ్ ప్లస్‌గా తీర్చిదిద్దాలి

- ఎంపీపీ గోదారి రమాదేవి

నవతెలంగాణ-జైపూర్

మండల పరిధిలో అన్ని గ్రామ పంచాతీలు బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మన్ సూచించారు. స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణతో కలిసి వివిధ గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధిహామీ సిబ్బంది, స్వయం సహాయ మహిళా సంఘాల సభ్యులతో శనివారం సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ రెండవ దశలో చేపట్టాల్సిన పనుల విషయమై మూడు రోజుల పాటు శిక్షన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి దశలో బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి, తదుపరి ఓడీఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అమలు చేయవల్సిన విధానాలపై ఎస్‌బీఎం సమన్వయ కర్తలు రాజేందర్, మల్లేషులు వివరించారు. సుస్థిరత, తడి, పొడి చెత్త నివారణ, వ్యర్థ నీటి నిర్వాహణ, ప్లాస్టిక్ నిర్వాహణ పట్ల చిత్ర ప్రదర్శన ద్వార అవగాహణ కల్పించారు. శిక్షణా కార్యక్రమములో తెలుసుకున్న వాటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయుటకు సంబంధిత సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల వారు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ అనిల్ కుమార్ కోరారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ ఏపీఓ బాలయ్య, ఏపీఎం రాజకుమార్ పాల్గొన్నారు.

